ప్రజాశక్తి
గురువారం 12 జనవరి 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





పోలవరం కాల్వ రోడ్డు నిర్మాణం కోల్డ్ స్టోరేజీలో...

- జక్కంపూడి - రాజమహేంద్రవరం మధ్య 156 కిమీ రహదారి ప్రతిపాదన
- గొల్లనపల్లి వరకు రూ.80 కోట్లతో మొదటి దశ పనులు ప్రారంభం
- ఏడేళ్లుగా నిలిచిపోయిన పనులు



నిలిచిపోయిన పోలవరం కాల్వ రోడ్డు నిర్మాణ పనులు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

విజయవాడ శివారు జక్కంపూడి నుంచి రాజమహేంద్రం వరకు పోలవరం కుడి ప్రధాన కాల్వ (పిఆర్‌ఎంసి) కట్టపై 156 కిలోమీటర్ల మేర చేపట్టిన నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఈ పనులను రాష్ట్ర ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలోకి నెట్టింది. దీంతో గన్నవరం సమీపంలోని గొల్లనపల్లి నుండి జక్కంపూడి వరకు రూ.80 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణం గత ఏడేళ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయింది. పోలవరం కాల్వతోపాటు ఈ రహదారి నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం భూ సేకరణ జరిపింది. అనంతరం విజయవాడ-రాజమహేంద్రవరం మధ్య దూరాన్ని తగ్గించడంతోపాటు విజయవాడ నగరానికి ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించి పనులు ప్రారంభించింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ పర్యవేక్షణలో కష్ణా పుష్కరాలు ప్రారంభానికి ముందు జక్కంపూడి నుంచి గొల్లనపల్లి వరకు రూ.80 కోట్లతో మొదటి దశ రోడ్డు నిర్మాణ పనులను అప్పటి ఉమ్మడి కష్ణాజిల్లా కలెక్టర్ ఎ.బాబు ప్రారంభించారు. పాతపాడు, నున్న, సూరంపల్లి, గొల్లనపల్లి నాలుగు లైన్ల రోడ్డు బ్లాక్‌టాప్ పనులు (మిగతా 6లో)

సంక్రాంతి సంబరాలకు

భవానీద్వీపం ముస్తాబు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ భవానీ ద్వీపం సంక్రాంతి సంబరాలకు ముస్తాబవుతోంది. పర్యాటక శాఖ ఆధ్వర్యాన ఈనెల 12 నుండి 16వ తేదీ వరకు సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. భవానీ ద్వీపంలోని పలు ప్రదేశాలను ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్దారు. గ్రామ వాతావరణం ఉట్టిపడేలా అలంకరించారు. దాదాపు 40 ఏళ్ల ముందు గ్రామ వాతావరణం ఎలా ఉండేదో అలా తీర్చి దిద్దుతున్నారు. ఎద్దుల బండ్లు, గడ్డితో కూడిన గుడిసెలు, వీధులు, రచ్చబండ ఉండేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. భోగి మంటలతోపాటు, చిన్న పిల్లల కోసం సాంప్రదాయ భోగి పండ్లతో వేడుకలు నిర్వహించనున్నారు. భారీ బొమ్మల కొలువు, సంప్రదాయ గొబ్బెమ్మలతో కూడిన రంగురంగుల రంగోలీలు ఉంటాయి. అంతేకాకుండా హస్తకళల మేళాలు కూడా ఏర్పాటు చేశారు. విజయవాడ నగరంతోపాటు పొరుగు జిల్లాల నుండి కూడా పర్యాటకులను ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తెలుగు సంస్కతీ సంప్రదాయాలపై అవగాహన కల్పించేవిధంగా ప్రత్యేకంగా అలంకరించిన హరిదాసు గానం, గంగిరెద్దుల ఆటగాళ్లు వాయించే సన్నాయికి తగ్గట్టుగా గంగిరెద్దుల విన్యాసాలు, గాలిపటాలు ఏర్పాటు చేస్తున్నారు. సందర్శకులకు వ్యాసరచన, ఎత్నిక్ వేర్, రంగోలి పోటీలు నిర్వహించనున్నారు. అయితే ఈ సంబరాలకు పర్యాటక శాఖ ప్రత్యేక టికెట్లను నిర్ణయించింది. పెద్దలకు రూ.300, ఆరేళ్ల నుంచి 12 ఏళ్లలోపు పిల్లలకు రూ.150 చొప్పున వసూలు చేయనున్నారు. సంక్రాంతి ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్, 1980లో మాదిరిగా పూర్వపు జీవనశైలి ఆధారంగా గ్రామ సెట్లు, అద్దాల మహల్, పజిల్ గార్డెన్ తదితర ఏర్పాట్లు పర్యాటకులను ఆకట్టుకోనున్నాయి. గురువారం మంత్రి ఆర్‌కే రోజా వేడుకలను ప్రారంభిస్తారు.

జగనన్న తోడు జమ

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో 51,515 మందికి 1.33 కోట్లు లబ్ధి

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (మచిలీపట్నం) : జగనన్న తోడు పథకం చిరు



చెక్కు అందిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

వ్యాపారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. జగనన్న తోడు పథకం ద్వారా రాష్ట్రంలోని లబ్ధిదారులకు బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి లబ్ధిదారుల ఖాతాలకు బటన్ నొక్కి వడ్డీ మొత్తాన్ని జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడ, మచిలీపట్నంలోని కలెక్టరేట్ల నుండి అధికారులు, లబ్ధిదారులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన అనంతరం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల లబ్ధిదారులకు కలెక్టర్లు డిల్లీరావు, రంజిత్ బాషా ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో జగనన్న తోడు పథకం కింద 51,515 మంది లబ్ధిదారులకు కోటీ 32 లక్షల 64 వేల 53 రూపాయలు జమ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 25,465 మందికి 57 లక్షల 6 వేల 53 రూపాయల వడ్డీని జమ చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 46,618 మందికి రూ.46.62 కోట్లు అందజేశారు. కృష్ణాజిల్లాలో జిల్లాలో 31,050 మందికి రూన.75.58 లక్షలు జమ చేశారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జిల్లాలో ఇప్పటి వరకు 56,253 మందికి రూ.57.27 కోట్లను 5 విడతలుగా ఇచ్చారు. ఈకార్యక్రమాల్లో ఎపి స్టేట్ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ పి.గౌతమ్‌రెడ్డి, డిప్యూటీ



చెక్కు అందిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ కె. శ్రీనివాస్, ఎల్‌డియం పి.కోటేశ్వరరావు, మెప్మా పీడీ ఎస్.ఎన్.విశాలాక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి కె.అనురాధ, కృష్ణాజిల్లా డిఆర్‌డిఎ పీడీ పిఎస్‌ఆర్.ప్రసాద్, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య పాల్గొన్నారు.

12 నుండి పెడన - బందరు లెవెల్ క్రాసింగ్ మూసివేత

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : పెడన, మచిలీపట్నం రైల్వేస్టేషన్ల మధ్య ఉన్న లెవెల్ క్రాసింగ్ ఐసి నంబరు 40ను అత్యవసర రైల్వేట్రాక్ మరమ్మతుల నిమిత్తం ఈనెల 12వ తేదీ ఉదయం 7 నుండి 14వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మూసివేస్తామని ఎస్‌సి రైల్వే మచిలీపట్నం సీనియర్ సెక్షన్ ఇంజనీర్ తెలిపారు. ఈ సమయంలో రోడ్ ట్రాఫిక్‌ను అటుగా అనుమతించబోమని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రోడ్డు ట్రాఫిక్‌ను మళ్లించాలని పేర్కొన్నారు.


వార్త మెయిన్ పేజీలో

జాతీయస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రారంభం





గుడివాడలో ఎన్‌టిఆర్ టు వైఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ జాతీయస్థాయి ఎడ్ల బండలాగుడు ప్రదర్శననుప్రారంభిస్తున్న పామర్రు ఎంఎల్‌ఎ కైలే అనిల్‌కుమార్, పోటీల దృశ్యం (మధ్యలో), విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు (కింద)

మిల్లర్ల మాయాజాలం

- మద్దతు ధరలో కోత
- నష్టపోతున్న మాండూస్ తుపాను బాధిత రైతులు
- బస్తాకు రూ. 630 నుంచి రూ. 530 వరకు మినహాయింపు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

గుడివాడ మండలం దొండపాడు గ్రామానికి చెందిన ముక్తినేని అమరేశ్వరరావుకు చెందిన వరికుప్ప ఇటీవల మాండూస్ తుపానుకు తడిసిపోయింది. మూడెకరాలు నూర్పిడి పూర్తయిన తర్వాత ధాన్యం మచ్చు (శ్యాంపిల్)ను గ్రామంలోని రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె)కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ధాన్యం తడిసిందని చెప్పి ఆన్‌లైన్లో కొనుగోలు చేయలేదు. ఆఫ్‌లైన్లో మిల్లర్లతో మాట్లాడుకోవాలని ఆర్‌బికె సిబ్బంది తిప్పి పంపారు. దీంతో ఆ రైతు గుడివాడ మల్లాయిపాలెంలోని వెంకట పద్మావతి రైస్‌మిల్లుకు తీసుకెళ్లారు. 75 కిలోల బస్తా మద్దతు ధర రూ.1530 ఇవ్వాల్సి ఉండగా, ధాన్యం రంగుమారిందనే కారణం చూపి మిల్లరు రూ.900కు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పారు. దీంతో ఆ రైతు ఒక్కో బస్తాకు రూ.630 కోల్పోయాడు. ఘంటసాల మండలం మల్లంపల్లికి చెందిన బూసి శేషగిరిరావుకు ధాన్యం బస్తాకు సమీపంలోని మిల్లర్లు రూ.1000 మాత్రమే చెల్లిస్తామని చెప్పారు. దీంతో బస్తాకు రూ.530 కోల్పోయాడు. ఎకరానికి సగటున 33 బస్తాల వరకు ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ అంచనా. బస్తాకు రూ.530 నుంచి రూ.630 వరకు మిల్లర్లు



తగ్గించి కొనుగోలు చేస్తే రైతుకు ఎకరానికి రూ.17,490 నుంచి రూ.20,790 వరకు మద్దతు ధరలో నష్టపోవాల్సి వస్తోంది. ఎకరానికి అన్ని ఖర్చులూ కలుపుకుని రూ.40 వేల వరకు పెట్టుబడి పెడితే రైతులకు రూ.29,700 నుంచి రూ.33 వేలు మాత్రమే చేతికందుతోంది. రూ.10,300 నుంచి రూ.7 వేలకుపైగా రైతులు పెట్టిన పెట్టుబడి నష్టపోవాల్సి వస్తోంది. ఈ ఇద్దరు రైతులే కాదు...ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో నిబంధనలు (మిగతా 6లో)

సంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు


మైలవరంలో...


జగ్గయ్యపేటలో...


నందిగామలో...

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ కాకతీయ అపోలో విద్యాసంస్థలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు హరిదాసుల వేషధారణతో మెప్పించారు. విద్యార్థినీ విద్యార్థులకు బోగి పండ్లతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దీవించారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ప్రిన్సిపల్ కాపా రవీంద్రనాథ్ తెలియజేశారు. సంబరాలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు వివిధ ఆటల పోటీలు, డాన్సులు, కోలాటం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఆవరణలో విద్యా సంస్థల డైరెక్టర్ కాపా భారతి, కాకతీయ ఎక్సలెన్స్ సీబీఎస్సీ ప్రిన్సిపాల్ కాపా కార్తికేయ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి వివిధ సాంస్కతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి .

వివేకానందలో...

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ముంద స్తుగా బుధవారం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బొమ్మల కొలువు, భోగి మంటలు, పొంగల్లు ఏర్పాటు చేశారు. హరిదాసు వేషధారణలో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సంక్రాంతి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. తెలుగు సాంప్రదాయం ఉట్టిపడే విధంగా బాల బాలికలు వస్త్రధారణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు కరస్పాండెంట్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ విద్యా సంస్థలలో...

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని విజ్ఞాన్ విద్యా సంస్థలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను బుదవారం కన్నుల పండుగగా నిర్వహించారు. పల్లెటూరి వాతావరణం కళ్ళ ముందు ఆవిష్కారమైనట్లుగా, తెలుగుతనం ఉట్టిపడేలా జరిగాయి. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు చిన్నారులను భోగి పళ్లతో ఆశీర్వదించారు. ప్రిన్సిపాల్ ఎన్ఎస్ సుధీష్ , ఉపాధాయులు మహమూద్ బాష, హరీష్, విజయ్, రాము , లాలీ , సీతారామయ్య కిరణ్ , పద్మజన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ


తిరువూరులో..

ప్రజాశక్తి-నందిగామ : కృష్ణా యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో నందిగామ కెవిఆర్ కళాశాల విద్యార్థులు సిల్వర్, కంచు పతకాలు సాదించారని కళాశాల పిజికల్ డైరెక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు తెలిపారు. ఈ నెల 9,10 తేదీలలో ఇబ్రహీంపట్నం జాకీర్ హుస్సేన్ కాలేజ్ లో జరిగిన పోటీలలో కళాశాల విద్యార్థి సిహెచ్ భవాని పవర్ లిఫ్టింగ్ పోటీలలో సిల్వర్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో బ్రౌంజ్ పథకాలు సాదించారని, కె.సందీప్, డి.కమల,బి.ప్రియాంకలు వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో బ్రౌంజ్ పథకాలు సాదించారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎంవై స్వామి, కళాశాల పాలక వర్గ అధ్యక్షులు వై.బాబురావు,పిజికల్ డైరెక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు అభినందించారు. **ప్రజాశక్తి - తిరువూరు :** కృష్ణా యూనివర్సిటీ పరిధిలోని అంత ర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ పోటీలలో తిరువూరు సాయి (అక్షర) కళాశాలకు చెందిన బికాం ఫైనల్ ఇయర్ విద్యార్థి చెరుకు శివతేజ అత్యంత ప్రతిభ కనబర్చాడు. ఈనెల 9వ తేదీన ఇబ్రహీంపట్నం లోని డాక్టర్ జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాల లో జరిగిన పోటీలలో శివతేజ పవర్ లిఫ్టింగ్ లో స్కాట్ 170 కేజీలు, బెంచ్ ప్రెస్ 87.5 కేజీలు, డెడ్ లిఫ్ట్ 25 కేజీలు మొత్తం 457.5 కిలోల బరువు ఎత్తి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నా డు. దీనితో పాటు వెయిట్ లిఫ్టింగ్ స్నాక్స్ 50 కేజీలు, క్లీన్ అండ్ జర్క్ 60 కిలోలు, మొత్తంగా 110 కిలోల బరు వు ఎత్తి వెండి పతకం కైవసం చేసుకు న్నాడు. బెస్ట్ ఫిజిక్ లో అద్భుత ప్రదర్శ న కనబరిచి వెండి పథకాన్ని కూడా కైవసం చేసుకున్నాడు. మట్టిలో మాణి క్యం వలే శివతేజ ప్రతిభ అమోఘం, అద్భుతమని కళాశాల డైరెక్టర్ ఎ.ఆర్. ధనుంజయ కొనియాడారు. బుధవారం శివతేజ ను కళాశాలలో ప్రిన్సిపాల్ బ్రహ్మాచారితో కలిసి ఆయన ఘనంగా సన్మానించారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండ లం నున్నలో సంక్రాంతి సందర్భంగా ది నున్న ఫ్రెండ్స్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో ముగిశాయి. విజయవాడ కు చెందిన భక్షు సీసీ విజేతగా నిలిచింది. అలాగే నున్నకి చెందిన పవన్ అండ్ మహేష్ సీసీ రెండో స్థానంలో నిలిచింది. ప్రధమ స్థానంలో నిలిచిన భక్షు సీసీకి రూ.25,000, రెండో స్థానంలో ఉన్న పవన్, మహేష్ సీసీకి రూ.15,000 నగదు బహుమతులను విజయవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారి బత్తిన రంగనాధ్ బాబు, గౌడ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు చలపాటి వెంకటేశ్వరరావు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు పవన్, మహేష్, శ్రీనివారావులు పాల్గొన్నారు.

'చైతన్య' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపిడ్స్ 2022 శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపిక అవడం గర్వకరణమని ప్రధానోపాధ్యాయులు లావణ్య తెలిపారు. వివిధ విభాగాలలో పోటీ పరీక్షలకు 114 మంది ఎంపిక అయ్యారని తెలి పారు. పోటీ ప్రపంచానికి దీటుగా మెరుగైన విద్య అందిం చడమే లక్ష్యంగా యాజమాన్యం ముందుకు సాగుతుందని తెలిపారు. ఏజిఎం మురళీకష్ణ, ఆర్ ఐ వినోద్, డీన్ కృష్ణ పాల్గొన్నారు.

తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కంచికచర్ల : నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పెద్ద బజారు, సత్రం బడి రోడ్డు, మసీదు సెంటర్ లో ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. మసీదు సెంటర్ నుండి జాతీయ రహదారి పక్కన గల వ్యాపారస్థులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు, తాగునీరు సమస్య, డ్రైనేజీ సమస్యలను ప్రస్తావించారు. తాగునీరు సక్రమంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి కనగాల రవికుమార్ ను ఆదేశించారు. సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, వైసిపి నాయకులు వేల్పుల శ్రీనివాసరావు, వంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ బాలికల పాఠశాలకు భూమి పరిశీలన




ప్రజాశక్తి - విజయవాడరూరల్ : విజయవాడ రూరల్ మండలం నున్నలో ఎపి రెసిడెన్షియల్ మైనార్టీ బాలికల పాఠశాల ఏర్పాటు కానుంది. ఆ పాఠశాలకు నున్నలో ప్రతిపాదించిన స్థలం ను ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ బుధవారం పరిశీలించారు. రెండు దశాబ్దాల క్రిత (2003లో) మైనార్టీ బాలికల కోసం విజయవాడలో ఈ పాఠశాలను ఏర్పాటు చేశారు. తొలుత విద్యాధర పురంలోని ఆర్‌టిసి శిక్షణ కేంద్రంలో తాత్కాలికంగా పాఠశాలను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం ఐరన్ యార్డులోని అద్దె భవనంలో నడుస్తోంది. ప్రస్తుతం పాఠశాలలో సుమారు 200 మంది బాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మైనార్టీ బాలికల పాఠశాలకు శాశ్వత ప్రాతిపదికన భవన నిర్మాణం చేపట్టేందుకు స్థలం కేటాయించాలని ఎపి రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శి ఇటీవల ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ ఢిల్లీరావుకు ప్రతిపాదనలు పంపించారు. విజయవాడ రూరల్ మండలం నున్నలో 2006లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఆర్ ఎస్ నంబర్ 370/1, 370/3 లో సుమారు ఐదు ఎకరాల భూమిని రెవెన్యూశాఖ సేకరించింది. అయితే, ప్రస్తుతం ఆ భూమి ఖాళీగా వుంది. ఈ స్థలం అనువుగా వుందని గుర్తించారు. ఈ కార్యక్రమం లో రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్, తదితరులు ఉన్నారు.

వైద్యానికి సాయం అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని విశ్వ బ్రాహ్మణ వీదికి చెందిన సుతారి అశోక్ కుమార్ పుట్టకతోనే ఒక చెయ్యి, కాలు అంగవైకల్యంతో పుట్టాడు. అతనికి వివాహం అయింది. అశోక్‌కు భార్య ఉమా మహేశ్వరి, ఇద్దరు పిల్లలను వున్నారు. వారి కుమారుడైన హేమంత్ కుమార్ బ్రెయిన్‌కి సంబంధించిన వ్యాధి రావడంతో చికిత్స నిమిత్తం విశాఖపట్నంలో హాస్పిటల్‌లో జాయిన్ చేయగా వైద్యానికి 4 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. నాలుగు లక్షల రూపాయలు అంటే సాధ్యం కాని సమయంలో వారు సహాయాన్ని కోరాగా స్పందించిన జగ్గయ్యపేట పట్టణ తెలుగుదేశం పార్టీ 21వ వార్డు కౌన్సిలర్ గెల్లా సంధ్యారాణి తన కౌన్సిలర్ 2 నెలల గౌరవ వేతనాన్ని బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గెల్లా వైకుంతేశ్వర రావు, గుంజ ఏడుకొండలు, కేళి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విజయవాడ పిఆర్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్ : పంచాయతీరాజ్ మినిస్టరియల్ ఉద్యోగుల సంఘం విజయవాడ యూనిట్ ఎన్నికలు విజయవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం జరిగాయి. ఎన్నికల అధికారి గా శ్రీనివాస్ వ్యవరించ్చారు.ఎన్ని కైన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సంఘ అధ్యక్షులుగా కె. సాయి గోపాల్, ఉపాధ్యక్షులుగా బి. విజయబాబు, ప్రధాన కార్యదర్శి గా ఎన్. షణ్ముఖ చారి, సహాయ కార్యదర్శి గా ఎం ఝన్సీ లక్ష్మి, కోశాధికారి గా వి. ప్రభాకర్, జిల్లా కౌన్సిలర్ లు గా వి. శ్యాంసన్ బాబు, డి. వి. కిషోర్ లు ఎన్నికయ్యారు.



ఉరేసుకొని బిటెక్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణ శివారు హనుమం తుపాలెంకు చెందిన బిటెక్ విద్యార్థి గాడిపర్తి శివకృష్ణ అనుమాన స్పదస్తితిలో మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. పెను గంచిప్రోలు మండ లం నవాబు పేట గ్రామ శివారు పంట పొలం లో ఒక చెట్టుకి ఉరివేసుకొని శివకష్ణ ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. శివ కృష్ణ తండ్రి నందిగామ లారీ ఓనర్ అసోసియోషన్ మాజీ అధ్యక్షులు గాడిపర్తి వెంకట నారాయణ. శివకృష్ణ ఉన్నత చదువు నిమిత్తం లండన్ ఫ్లైట్ ఎక్కాల్సి ఉండగా, సర్టిఫికేట్లు సరిగా లేక ఎయిర్ పోర్ట్‌లో ఆపినట్లు సమాచారంతో మనస్థాపానికి గురై మృతి చెందినట్లు సమాచారం. మంగళవారం మధ్యాహ్నం నుంచి స్నేహితులను కలవటానికి అని ఇంటి నుండి బయటకు వెళ్ళి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసినట్లు తెలిసింది. బుధవారం ఉదయం నవాబుపేట గ్రామ వాసులు పంట పొలాలకు వెళుతుండగా చెట్టుకు వేలాడుతూ మతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్,మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య శివకష్ణ మతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

భీమవరం భూ సమస్య పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో భీమవరం భూ సమస్యను పరిష్కరించాలని, అసైన్డ్ భూముల సాగుదారులకు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని జగ్గయ్యపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద బుదవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ 1974వ సంవత్సరంలో చిల్లకల్లు గ్రామం పరిధిలో ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన వారికి పంపిణీ చేసిందన్నారు. అయితే సాగు చేస్తున్న భూమిని కొందరు భూస్వాములు ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారనీ, భూమిలోకి దళితులు రాకుండా తప్పుడు కేసులు బనాయించారనీ, అయినా వాటిని తట్టుకొని వారు నిలబడ్డారన్నారు. 1977 చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చిన భూములకు హద్దులు చూపించాలని, భూస్వాముల ఆగడా లను అరికట్టాలని, దళితులకు రక్షణ కల్పించాలని కళ్యాణ్ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జగ్గయ్యపేట మండల నాయకులు కోట కృష్ణ, సిఐటియు వత్సవాయి మండల కార్యదర్శి బొడ్డు రాము, భూ పోరాట కమిటీ సభ్యులు సోమ రవి, సుబ్బారావు, విమలమ్మ, మేరీ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కోట కళ్యాణ్, తదితరులు

గృహ నిర్మాణంలో పురోగతి లేకుంటే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఈనెల 25వ తేదీ లోపున ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలిసి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని గృహ నిర్మాణాల పురోగతిపై సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అధికారులతో సమీక్షించి గృహ నిర్మాణాల పురోగతి అత్యల్పంగా ఉన్న మండలాలో వాస్తవ స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిలో అశ్రద్ధ, జాప్యం, ఆదేశాల అమలులో కనబరుస్తున్న నిర్లక్ష్యాన్ని తక్షణమే విడిచి పెట్టాలన్నారు. సచివాలయాల వారీగా కేటాయించిన వారాంతపు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. మిగిలిన గహాలను అన్ని స్టేజిల్లో పూర్తి చేసేందుకు నియోజకవర్గ స్పెషల్ అధికారులు, హౌసింగ్ అధికారులు, సంబంధిత మండల తాసిల్దారులు, ఎంపీడీవోలు, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గహ నిర్మాణాల విషయంలో అత్యల్ప స్థాయిలో పెదపారుపూడి మండలం ఉందన్నారు. ఈ వీడియో సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, డ్వామా పి.డి,ఇంఛార్జి హౌసింగ్ పిడి



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

జీవి సూర్యనారాయణ, పంచాయతీరాజ్ ఎస్ ఇ ఎం. ఈరాస్వామి, టిడ్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.చిన్నోడు, హౌసింగ్ ఈఈ , మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : మాండూస్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని జిల్లా కౌలురైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, జిల్లా కమిటీ సభ్యులు వాకా రామచంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తుఫాను వల్ల రంగు మారిన చెడిపోయిన మొలకెత్తిన ధాన్యం ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటన చేశారని వివరించారు. కానీ నేడు పది నుండి 40 శాతం ఉంటే బస్తా ధాన్యం 1000 రూపాయలకే కొనుగోలు చేస్తామని అధికారులకు ఆదేశాలు జారీ చేయటం జారీ చేయటం రైతులను దగా చేయటమే అని మండిపడ్డారు. రైతు భరోసా కేంద్రాలలోని ధాన్యం తేమ శాతం నిర్ణయించాలని డిమాం డ్ చేశారు. ఆరుగాలం పండించిన పంట ప్రకతి విలయతాండవానికి నష్టపోగా, ప్రభుత్వ విధానాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నేడు తలెత్తుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ నిబంధనలను తొలగించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

టిడిపి నాయకుల పర్యటన

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ బుధవారం పర్యటించారు. కంకటావ పంచాయతీలో పర్యటించి గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కత్తిరెడ్డివానిపాలెంలో కూలిపోయిన వంతెనను ఆయన పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అలాగే గ్రామంలో మరికొన్ని సమస్యలను ప్రజలు ఆయన దష్టికి తీసుకువచ్చారు. కంకటావ సర్పంచ్ మద్దాల బాబురావు, వైస్ వైస్ ప్రెసిడెంట్ శివ నారాయణరావు, వాకా శ్రీనివాస్ రావు, ఎక్స్ ఎంపీటీసీ శ్రీనివాస్, ఎర్రపోతు గంగన్న, తోట పోతురాజు, తోట శివన్నారాయణ, బూరగడ్డ బిక్షం, బూరగడ్డ భాను పాల్గొన్నారు.



కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి- పెదపారుపూడి : పేదల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని వానపాముల గ్రామంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు పడుతున్నా మని వాటిని తొలగించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, గ్రామ సర్పంచ్ పాతూరు రమేష్, అప్పికట్ల ఆశాజ్యోతి, గోళ్ళ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే బలం : ఎంపి


ప్రజాశక్తి-గన్నవరం : పార్టీకి గ్రామ నాయకులు కార్యకర్తలే బలమని వైయస్సార్సీపి ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అన్నారు. బుధవారం గన్నవరం ఏబి కన్వెన్షన్ హాలులో గన్నవరం నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు విస్తత సమావేశం జరిగింది. ఎమ్మెల్యే వంశీ సారథ్యం వహించారు. రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ నేతృత్వంలో జనరంజకమైన పాలన సాగుతోందన్నారు. ప్రజలందరికీ అవసరమైన సంక్షేమ పథకాలు అందించడం ద్వారా వారి జీవితాల్లో ఆనందం వెల్లివిరిసేలా చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ గ్రామ నాయకత్వం అంత ఏకతాటి పైకి వచ్చేలా కషి చేస్తున్నట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టా మన్నారు. ఈ



మాట్లాడుతున్న ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి

కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, ఎంపీపీ అనగాని రవి, జడ్పిటిసి ఏఈ రాణి, కో ఆప్షన్ సభ్యులు గౌసాని, పార్టీ పరిశీలకులు, తదితరులు పాల్గొన్నారు.

ఐవిఎం డైరెక్టర్ సురేష్ దంపతుల ఔదార్యం



ప్రజాశక్తి-చల్లపల్లి : నాలుగేళ్ల పసిప్రాయంలో తండ్రిని కోల్పోయిన చిన్నారికి అనాధ శరణాలయంలో ఆశ్రయం కల్పించి పెంచి పెద్దచేసి చదివించి ప్రయోజకురాలిని చేయటంతోపాటు ఉద్యోగస్తునికి ఇచ్చి ఘనంగా వివాహం జరిపించారు ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్...రోజా దంపతులు. డా.వేములపల్లి సురేష్. చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఐవీఎం హెూమ్ నడుపుతున్నారు. మోపిదేవికి చెందిన దోనవల్లి గీత నాలుగో ఏట తండ్రిని కోల్పోవటంతో తల్లి.. సోదరుడితో కలిసి హెూంలో చేరింది. నాటి నుంచీ నేటి వరకు 17 సంవత్సరాలపాటు పిల్లల సంరక్షణ బాధ్యతలు చూసిన సురేష్ దంపతులు గీతను బీకాం వరకూ చదివించి ప్రయోజకురాలిని చేశారు. హైదరాబాద్ హెచ్‌సీఎల్ లో ఉద్యోగం చేస్తున్న జగదీష్ ప్రసాద్ తో వివాహం నిశ్చయించి మంగళవారం ఐవీఎం హెూమ్ లో అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు. కుటుంబ సభ్యుల వివాహం చేసినట్లుగా ఎంతో గ్రాండ్ గా గీత వివాహం జరిపించటం చూసిన ప్రతి ఒక్కరూ ఐవీఎం డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ రోజా దంపతులను అభినందించారు. వివిధ వర్గాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రభుత్వంతో పాటు గ్రామాభివద్ధికి ఉన్నత స్థాయిలో ఉన్నవారు జన్మనిచ్చిన గ్రామానికి తోడ్పడాలని గ్రామ సర్పంచ్ పోలిమెట్ల శ్రీరామ్ (నాని) పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎలుకపాడు గ్రామంలో గురువారం మాజీ ప్రెసిడెంట్ మూల్పూరు. వెంకటేశ్వరరావు 102 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు .ఈ సందర్భంగా శ్రీరాం మాట్లాడుతూ వెంకటేశ్వరరావు తనయుడు ఎంవిఎస్ఎన్ఎల్ ప్రసాద్ గ్రామానికి చేస్తున్న సేవలు అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు మున్నంగి .నిరీక్షణ రావు, ప్రొద్దుటూరు. రవికుమార్, అజ్మీర. వెంకటేశ్వరరావు, పోలిమెట్ల. సీతామహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య



ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక వల్లూరిరాజా సెంటరులోని హ్యాపీ డే రెస్టారెంటు వంట గదిలో ఉరివేసుకొని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. మతుడు అదే రెస్టారెంట్లో వంటమెస్త్రిగా (చెఫ్) పనిచేస్తున్న కుక్కల మోహన్ (22) గా గుర్తించారు. ప్రేమ వ్యవహారం విఫలం కావడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. బుధవారం ఉదయం యజమాని యధావిధిగా రెస్టారెంట్ తెరిచే క్రమంలో ఫ్యానుకు వ్రేలాడుతూ మోహన్ కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న అర్.పేట పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

రంగుమారిన ధాన్యం కొనుగోలు : తహశీల్దారు

ప్రజాశక్తి -మొవ్వ : రంగుమారి నాణ్యత కోల్పోయిన ధాన్యాన్ని ప్రత్యేక మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నట్లు తహశీల్దారు సిహెచ్. ఆంజనేయ ప్రసాద్ పేర్కొన్నారు. మొవ్వ మండలం కూచిపూడి లోని విజయ సాయి రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీ చేసిన తహశీల్దారు స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ రంగు మారిన ధాన్యం బహిరంగ మార్కెట్‌లో మిల్లర్ల ద్వారా కొనుగోలు చేయించి రైతులకు న్యాయం చేకూర్చేందుకు నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా ప్రత్యేక మద్ధతు ధర ప్రకటించినట్లు చెప్పారు. టెక్నికల్ అసిస్టెంట్ నిర్దేశించిన ధాన్యం నాణ్యతాప్రమాణాల మేరకు పది శాతం రంగుమారిన ధాన్యాన్ని క్యింటాలు రూ 1930ల చొప్పున 75 కిలోలు రూ1450లకు, పది నుంచి 20 శాతం వరకు క్వింటాలు రూ 1750ల చొప్పున 75 కిలోలు రూ1325లకు, 20 నుంచి 30 శాతానికి క్వింటాలు రూ1530ల చొప్పున 75 కిలోలు రూ 1150లు, 30 నుంచి 40 శాతానికి క్వింటాలు రూ1400ల చొప్పున 75 కిలోలు రూ1050లు, 40 శాతంపైన రంగు మారిన ధాన్యాన్ని క్యింటాలు రూ 1300ల చొప్పున 75కిలోలు రూ 1000ల మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు విషయంలో పై నిభందనలను అందరు మిల్లర్లు, పిపిసి సిబ్బంది ఖచ్చితంగా పాటించాలని తహశీల్దారు స్పష్టంచేశారు. ఫైన్ క్వాలిటీ ధాన్యం మద్దతు ధర క్యింటాలు రూ2040లు కాగా 75కిలోల ధర రూ 1530లుగా ఉంది.

రైస్ మిల్లుల తనిఖీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో రైస్ మిల్లులను ఆర్డీవో ఎన్ విజయ్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి తేమశాతం ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టకుండా తదితర అంశాలలో షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మిల్లర్లను ఆదేశించారు. సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. మండల తాసిల్దార్ మస్తాన్ ఆర్డిఓ వెంట ఉన్నారు.

హ్యాండ్‌బాల్ క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్- కెడిహెచ్ఎ గన్నవరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సబ్ జూనియర్ మరియు జూనియర్ బాలుర జట్లకు కోచింగ్ క్యాంపును నిర్వహిస్తోంది. గత మూడు రోజులుగా హ్యాండ్‌బాల్ జాతీయ క్రీడాకారిణి, జిల్లా జట్టు కోచ్ టి. శ్రీ లత విస్తృతంగా కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తోంది. మ్యాచ్‌ల సమయంలో గోల్స్ పొందడానికి గేమ్ మెళుకువలను నేర్పుతోంది. ఆమెకు సీనియర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు మద్దినేని వెంకట సత్య ప్రసాద్ మరియు జి రాంబాబు సహాయం చేస్తున్నారు. జనవరి 13 నుంచి 14 వరకు కష్ణా జిల్లా గన్నవరంలోని బాలికల జడ్‌పిహెచ్ పాఠశాలలో జరిగే అంతర్ జిల్లా సబ్ జూనియర్, జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా జట్లను కృష్ణా జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఎంపిక చేసింది. ఇందుకు సంబంధించి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో గన్నవరం బాలికల జడ్పీహెచ్ పాఠశాలలో ఇరు జట్లకు శిక్షణ శిబిరం ప్రారంభమైంది. మ్యాచ్‌ల సమయంలో ఎక్కువ గోల్స్ ఎలా సాధించాలో, ప్రత్యర్థి జట్ల గోల్‌లను ఎలా నిరోధించాలో కోచ్‌లు బోధిస్తున్నారు. ఈ టోర్నీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లను ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక చేస్తామని కోచ్ టి. శ్రీలత తెలిపారు.

వేంపాడులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం వేంపాడు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్టానికి కార్య క్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ అరుమాళ్ళ వెంకట కష్ణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొలుసు రవేంద్ర బాబు, బీమవరపు నాగిరెడ్డి, మేకల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సిఐటియు పతాకావిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విజయవాడ పటమట ఈసేవ కేంద్రం వద్ద బుధవారం సిఐటియు జెండా ఆవిష్కరణ జరిగింది.



బెంగుళూరులో ఈనెల 18 నుండి 22వ తేదీ జరిగే సిటియు 17వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్యదర్శి డి.రవీంద్ర సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. తూర్పు సిటీ అధ్యక్షులు వి.బి.రాజు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని, వీటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.కె.మస్తాన్‌తోపాటు ఏడుకొండలు, యల్లారావు, వాసు హరికష్ణ, వెంకటరమణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపి కుట్రలను తిప్పికొడతాం

వైసిపి తూర్పు సమన్వయకర్త దేవినేని అవినాష్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మహిళలపై పథకం ప్రకారం



టిడిపి నేతలు దాడులకు పాల్పడ్డారని వైసిపి విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్ అన్నారు. సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణను చూసి టిడిపి నేతలు ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్ని వర్గాల అభివద్ధికి సీఎం జగన్ నిరంతరం కషి చేస్తున్నారని తెలిపారు. టిడిపి నేతల్లా మాయమాటలు చెప్పడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై టిడిపి విష్రపచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రజల్లోకి అబద్దాలు తీసుకెళ్లాలని ప్రత్నిస్తోందన్నారు. పథకం ప్రకారమే వాలంటీర్‌పై టిడిపి నేతలు దాడి చేశారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ తూర్పు నియోజకవర్గ నేతలతో సమావేశమై దేవినేని అవినాష్‌ని గెలిపించాలని ప్రకటించినప్పటి నుంచి వారి కుట్రలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఎన్నికలయ్యేదాకా కుట్రలకు పాల్పడుతారని, వీటిని ఎదుర్కొని తూర్పు నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురవేస్తామని దేవినేని అవినాష్ తెలిపారు.

బాలికపై అత్యాచారం కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి-భవానీపురం: అత్యాచారం కేసులో నిందితునికి జీవితకాలం జైలు, జరిమానా విధిస్తూ విజయవాడ పోక్సో కోర్ట్ స్పెషల్ జడ్జి డాక్టర్ ఎస్.రజిని బుధవారం తీర్పు ఇచ్చారు. విద్యాధరపురం లేబర్ కాలనీకి చెందిన మహిళ భర్తతో విడిపోయి తన ఇద్దరు పిల్లలతో తల్లి వద్ద జీవిస్తోంది. ప్రతిరోజూ పనికి వెళ్తూ పిల్లలను తన తల్లి వద్ద ఉంచి వెళ్తుండేది. మహిళ ఇంటిపక్కన నివసిస్తున్న వ్యక్తి 2021 జనవరి 30న 11 ఏళ్ల బాలికను తన ఇంటికి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. ఈ కేసులో నిందితుడు షేక్ అయాజ్ అహ్మద్‌పై నేరం రుజువు కావడంతో జీవితకాలం జైలు, రూ.2.41 లక్షలు జరిమానా, బాధిత బాలికకు రూ.5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

నోట్: యాడ్‌పర్సన్...పొటో వచ్చేటట్లు చూడగలరు..

రైటప్: చెక్కును అందజేస్తున్న దృశ్యం

'జగనన్న తోడు' పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: జగనన్న తోడు పథకాన్ని సద్వినియోగం చేసుకొని చిరు వ్యాపారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నగర



కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో జగనన్న తోడు పథకంలో భాగంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ 'జగనన్న తోడు' ద్వారా రుణాలు తీసుకుని సక్రమంగా బ్యాంకులకు చెల్లించిన 20,465 స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.57,06,053 వడ్డీ జమ చేయడమైందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, కార్పొరేటర్లు అంబటిపూడి నిర్మల కుమారి, భీమిశెట్టి ప్రవలిక, మొహమ్మద్ రెహానా నాహిద్, సయ్యద్ అలీమ్, జోనల్ కమిషనర్ రవిచంద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శకుంతల పాల్గొన్నారు.

మంచి పుస్తకాలు చదవండి : లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు చదువుతో పాటు మంచి పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానాన్ని సముపార్జించవచ్చని విశ్రాంత సిబిఐ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ అన్నారు. పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు సందర్భంగా యువజన దినోత్సవ వేడుకలు బుధవారం కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రకు సంబంధించిన పుస్తకాలు చదవడం ద్వారా ధైర్యంగా అందరి ముందు మాట్లాడగలరని ఆయన సూచించారు. ఏ వృత్తిలో స్థిరపడాలి అని అనుకుంటున్నారో ఆ వృత్తిలోని వారితో తరచూ చర్చించి సూచనలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు



అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి లక్ష్మణస్వామి, కోశాధికారి కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ జి.లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఇ.పతాంజలి శాస్త్రి పాల్గొన్నారు.

రైతులకు అండగా సహకార సంఘాలు : ఉదయభాను



ప్రజాశక్తి-వత్సవాయి: రైతులకు అండగా నిలిచేందుకు సహకార సంఘాల అభివృద్ధికి సిఎం జగన్ విశేష కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని కన్నెవేడు గ్రామంలో 30.25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఆర్‌బికెల ద్వారా రైతులకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. అలాగే మండలంలోని ఇందుగుపల్లి గ్రామంలో 17.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ విలేజ్ క్లినిక్‌ను ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు తమ ఊరు దాటి వెళ్లకుండా ఉన్న ఊర్లోనే వైద్య చికిత్సలు అందించేందుకు వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీంతో వైద్యరంగంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా వైద్య ఆరోగ్య రంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విలేజ్ క్లినిక్‌లో 14 రకాల ప్రాథమిక పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్యక్రమంలో కేడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జడ్పిటిసి యేసుపోగు దేవమణి, గాదెల రామారావు, మాజీ సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, కిలారు హనుమయ్య, వాసిరెడ్డి కష్టారావు, గ్రామ సర్పంచ్ చావా దుర్గారాణి శ్రీధర్, ఎంపీటీసీ లావుడియా లక్ష్మి, బుజ్జి, గంగిపోగు శిరీష తదితరులు పాల్గొన్నారు.



మంచుతో వాహనదారులకు ఇక్కట్లు

ప్రజాశక్తి-వత్సవాయి: పొగ మంచు దట్టంగా పెరగడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ఉదయం 10 గంటల వరకు ప్రయాణించాలంటే అరిచేతులో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుందని ప్రయాణికులు వాహన చోదకులు అంటున్నారు. వాహనాలు దగ్గరికి వచ్చేంతవరకు కనిపించకపోవడంతో జాగ్రత్తగా వాహనాలు నడపాల్సి వస్తుందని డ్రైవర్లు అంటున్నారు. సిగ్నల్స్ హెడ్లైట్లు వేసిన కూడా పొగ మంచు దట్టంగా రావటంతో రోడ్డు కనిపించక బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సి వస్తుందని వాహనదారులు అంటున్నారు.

రసవత్తరంగా షటిల్ టోర్నమెంట్

ప్రజాశక్తి-తిరువూరు: సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, జనవిజ్ఞానవేదిక (జెవివి), ప్రజానాట్యమండలి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తిరువూరు ఎంపిడిఓ కార్యాలయం రోడ్డులోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాల యం ప్రాంగణంలో నిర్వహిస్తున్న షటిల్ డబుల్స్ టోర్న మెంట్ పోటీలను రెండవ రోజు బుధవారం కూడా రసవత్తరంగా జరిగాయి. మొత్తం 26 జట్లులు తలప డినట్లు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. గురు వారం పాటలు, డ్యాన్స్ పోటీలు ఉంటాయన్నారు. టాస్ వేసి పోటీలను యుటిఎఫ్ సీనియర్ నాయకులు పసుపులేటి శీనయ్య ప్రారంభించిన ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం.నాగేంద్ర ప్రసాద్, కడిమి పాపారావు, ఎల్.గంగాధర్, రెబ్బ నాగమల్లే శ్వరరావు, ఆకుల రవి, బి.వెంకటేశ్వరరావు, పంతంగి శ్రీనివాసరావు, కూరపాటి వెంకటరత్నం, చప్పిడి సురేష్, చెరుకు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలని ఆందోళన

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 43వ డివిజన్ ఊర్మిళానగర్‌లోని అబూబకర్ మసీదు రోడ్డులో, రోడ్డుని కొంతమేర మూసివేస్తూ ఫెన్సింగ్ వేసేందుకు నగరపాలక సంస్థ అధికారులు ప్రయత్నిస్తున్నారంటూ బుధవారం ఆ ప్రాంతంలో స్థానికులు ఆందోళనకు దిగారు. గతంలో పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం ఉంచిన ఖాళీ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసేందుకు కార్పొరేషన్ అధికారులు సిమెంట్ పోల్స్ పాతేందుకు వీలుగా గోతులు తీయించారు. ఇలా చేస్తే అబూబకర్ మసీదు రోడ్డు వెడల్పు బాగా తగ్గిపోయే ప్రమాదం ఉందని, తమ ఆటోలు, మినీ వ్యాన్లు, మోటార్ సైకిళ్లు ఎక్కడ పెట్టుకోవాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక 43వ డివిజన్ టిడిపి అధ్యక్షులు దూది బ్రహ్మయ్య అక్కడికి వచ్చి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. కార్పొరేషన్ అధికారులు రోడ్డుని మరీ కుదించి వేసేలా ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. రోడ్డులో సైడు కాలువ ఒకవైపే నిర్మించారని, రెండవ వైపు లేదని, అటువైపు సైడ్



ఊర్మిళానగర్‌లో రోడ్డును పరిశీలిస్తున్న బ్రహ్మయ్య, స్థానికులు

కాలువ నిర్మించాలన్నా ఇబ్బంది అవుతుందని ఆయన తెలిపారు.. ఈ విషయాన్ని పరిశీలించి అధికారులు రోడ్డు మార్జిన్ ఆ ప్రాంతంలో వెడల్పుగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ టిడిపి ఉపాధ్యక్షులు ఇందుకూరి యువరాజ్, టిఎన్‌టియుసి అధ్యక్షులు కొనికి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు బంగారు కాసుల హారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయానికి బుధవారం తిరుపతికి చెందిన ఆర్.సావిత్రమ్మ, భర్త రామకృ అమ్మవారి అలంకారం నిమిత్తం 39 గ్రాములు బరువు గల బంగారు కాసుల పేరును ఆలయ అధికారులను కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం అందజేశారు.

డేటా అనాలసిస్‌పై పట్టు సాధించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు డేటా ఎనాలసిస్‌పై పట్టు సాధించడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలను పొందుతారని కెఎల్ విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.శివకుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఆధ్వర్యంలో 'పైతాన్ ఫర్ డేటా ఎనాలసిస్' అంశంపై ఐదు రోజుల పాటు జరిగిన వర్క్‌షాప్ బుధవారం ముగిసింది. ముగింపు సభలో శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాపితంగా డేటా ఎనాలసిస్ రంగంలో చాలా విస్తతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. దీనిపై పట్టు సాధించటం ద్వారా ఆయా అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రధానంగా డేటా ఎనాలసిస్‌కు సంబంధించిన పైతాన్ సాఫ్ట్‌వేర్ చాలా చక్కని ఫలితాలను అందిస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు వారి రంగాల్లో వస్తున్న మార్పులను, అభివద్ధిని తెలియజేసేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మిప్రసన్న, సిహెచ్ రాధ, డాక్టర్ పి శేషుబాబు, డాక్టర్ సురేఖ్, సిహెచ్ సౌజన్య, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డివిఆర్ కాలనీలో మహిళలపై దాడులు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ డివిఆర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం పలువురు మహిళలపై బిసికాల కి చెందిన పలువురు వ్యక్తులు దాడులు చేశారు. పాత కక్షలు పురస్కరించుకుని డివిఆర్ కాలనీ కు చెందిన పీట్ల దుర్గ, గుంజి రమణ, మహాలక్ష్మి,చింతల రమేష్,మహేశ్వరీ, ఇంకా పలువురు మహిళలపై కారం చల్లి మారణాయుధాలతో దాడులు చేశారు. క్షతగాత్రులు నందిగామ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రులను సిపిఎం నాయకులు కటారపు గోపాల్, సయ్యద్ ఖాసిం, బత్తుల వెంకటేశ్వర్లు , నాగరాజు, ఉప్పు శ్రీను పరామర్శించారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు నందిగామ సిఐ కె సతీష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పరిపాలన చేతగాకే దాడులు : సౌమ్య

ప్రజాశక్తి-కంచికచర్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అధికారాన్ని అడ్డుపెట్టకొని ప్రశ్నించే వారి గొంతు నొక్కటం ఆయన చేతకాని పరిపాలనకు నిదర్శనమని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు.. స్థానిక అంబేద్కర్ కాలనీలో బుధవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. తొలుత ఆయా కాలనీ ప్రజల నుంచి ప్రభుత్వం అసమర్థత పాలనపై అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ పింఛను రావట్లేదని ప్రశ్నించిన వారిపై అమానుషంగా దాడులు జరపటం ఏమిటని ప్రశ్నించారు. అన్ని రంగాలను నిర్వీర్యం చేసిన సీఎం జగన్ రెడ్డిని ప్రజలు ఇంటికి పంపాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు, పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక, పట్టణ టిడిపి అధ్యక్షుడు వేమా వెంకట్రావు, నాయకులు గుర్రం రామకృష్ణ, గుత్త రత్నం, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారంనాడు సందడిగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు.

కలెక్టరేట్ : విద్యార్థి దశ నుండే విద్యార్థులు మంచి ఆలోచనలు అలవర్చుకోవాలని కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి తహేర సుల్తానా, జిల్లా పౌరసరఫరాల అధికారిణి వి. పార్వతి కోరారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు చందమామ బాబు ఆధ్వర్యంలో మచిలీపట్నంలో బుధవారం రుస్తుంబాధ పార్కు బాలిక ఉన్నంత పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ముగ్గులను తిలకించి బహుమతులను అందించారు. డివైఇఒ యువి సుబ్బారావు, నగరపాలక సంస్థ కమిషనర్ పి.చంద్రయ్య, మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు, నగర ప్రజారోగ్య అధికారి డాక్టర్ యార్లగడ్డ సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వెలుగు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** గన్నవరంలోని శ్రీ మల్లికార్జున హైస్కూల్ లో బుధవారం సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి వేడుకల్లో వివిధ వేషధారణలో విద్యార్థులు ఆకర్షణగా నిలిచారు. బోగీ మంటలు, పిల్లలకు బోగీ పళ్లు, రంగవల్లుల పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్కూలు కరస్పాండెంట్ ఎన్. చిన్న వెంకటరాయుడు, హెచ్ఎం మాధవి లత పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ఎంఈఓ మార్గరేట్ గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **గన్నవరం :** ఉంగుటూరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ముక్కపాడు సచివాలయంలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు సందేశం ఇచ్చారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. విస్తరణాధికారి ఎం.అమీర్ బాష, స్టేషన్ ఇన్‌స్పెక్టర్, ఉంగుటూరు, పంచాయతీ కార్యదర్శి వి.కృపకుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



బంటుమిల్లిలో



చల్లపల్లిలో



మచిలీపట్నంలో



ఉయ్యూరులో



గుడ్లవల్లేరులో



ఉంగుటూరులో

గుడివాడ : వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాటిమీద గల త్రివేణి పబ్లిక్ స్కూల్ సెంటర్‌లో మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, ప్లేట్ అండ్ గోలీలాటలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము మాట్లాడారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ శంకర్, శంకరంపాడు సర్పంచ్ కైలే సుబ్బారావు, ఫౌండేషన్ సభ్యులు దేవరపల్లి వినయ్‌ప్రకాష్, గొర్రెముచ్చు వెంకటనరసింహారావు, తుమేటి శ్రీనివాసరావు, గూడపాటి ప్రశాంతి, గోరుముచ్చు మణి, వై.వీరకుమారి, తబిత, స్వర్ణకుమారి, బొట్టు వెంకయ్య, మెరుగు ప్రసాదు, రుంజల రవి, కల్లేపల్లి పవన్, తరుణ్, బాబి, దమ్ము వెంకటేష్, బోడపాటి నరేష్, పాల్గొన్నారు. **చల్లపల్లి :** స్థానిక క్రాంతి జూనియర్ కాలేజ్‌లో సంక్రాంతి సంబరాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ దుట్టా శివరాం ప్రసాద్ మాట్లాడారు. ముగ్గులు, ఆటల పోటీలను నిర్వహించారు విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** బంటుమిల్లిలోని కొమ్మారెడ్డి (ఇంగ్లీష్‌మీడియం) హైస్కూలులో సంక్రాంతి సంబరాలు ఘనంగా బుధవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా బంటుమిల్లి సర్పంచ్ వి.కృష్ణవేణి దంపతులు, పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిశోర్, దంపతులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విదాలు, తెలుగమ్మాయి-తెలుగబ్బాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు నగదు బహుమతులు, మెమెంటోలను అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. పండుగపాటలు, గంగిరెద్దుల ఆటలు, పగటి వేషధారుల వేషాలతో విద్యార్థులు అలరించారు. తల్లిదండ్రులు, పురప్రముఖులు పాల్గొన్నారు. చిన్నారులకు తల్లులు, ఉపాధ్యాయులు బోగిపళ్లను పోసి ఆశీర్వదించారు. **ఉయ్యూరు :** మండలం, ఉయ్యూరు టౌన్ పరిధిలో కంకిపాడు సిఐ పరమేశ్వర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఏజి అండ్ ఎస్ జీ క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. హరి దాసు కీర్తనలను, గంగిరెద్దులు, సంక్రాంతి ముగ్గులు, విద్యార్థుల నృత్యాలతో అలరించారు. గత మూడు రోజులగా కంకిపాడు పోలీస్ సర్కిల్ వారు విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. డిఎస్పి విజయపాల్, కంకిపాడు సిఐ పరమేశ్వర్, ఎస్ఐ వీర ప్రసాద్, దుర్గారావు, ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని), వైస్ చైర్మన్ సోలె సురేష్ పాల్గొన్నారు.

జిఒ నెంబరు ఒకటి కాపీలు దహనం

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం.1ని నిరశిస్తూ ఆ జీవో కాపీలను స్థానిక బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం దగ్ధంచేశారు. ఈసందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం చీకటి రోజుల్లోకి ప్రజలను నెట్టేస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా రాష్ట్రప్రభుత్వ చర్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలపై ప్రభుత్వం నియంతృత్వ దోరణితో వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బాజీ బాబు తెల్లాకుల, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రాజేష్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి.కీర్తి, జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, ప్రశాంతి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** స్థానిక హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్డులోని సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు మండల కోశాధికారి సిహెచ్ రాఘవయ్య జండాను ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. అనంతరం జీవో కాపీలను దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ ముఠా ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్.సురేష్, గిరి, బాలరాజు, సత్యనారాయణ, అప్పారావు, తాళం మధు సోదరులు పాల్గొన్నారు.



ఉయ్యూరులో



పెదపారుపూడిలో

సర్పంచ్ సొంత డబ్బులతో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిధిలోని అశ్వరావు పాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రోడ్డు దెబ్బ తినడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించిన గ్రామ సర్పంచ్ పి లంకమ్మ ప్రసాద్ తన సొంత ఖర్చులతో రహదారి నిర్మాణం చేశారు. పంచాయతీ నిధులు అందుబాటులో లేనప్పటికీ తన సొంత నిధులతోనే రోడ్డు నిర్మాణం చేయించారు. గ్రామస్తులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని మరోసారి రుజువు చేసుకున్న సర్పంచ్‌కి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



పారిశుధ్యంపై అప్రమత్తంగా ఉండాలి : డిఎంఅండ్‌హెచ్‌ఒ

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ జి.గీతా భాయి బుధవారం ఆతస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఆసుపత్రి రికార్డులను పరిశీలించి రోజు వారి ఎంత ఓపీ వస్తుందో డాక్టర్ వేమూరి ప్రమోద్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు. మందుల విభాగంలో ఫ్రీజర్ లీకేజీని గమనించిన ఆమె వెంటనే టెక్నిషియన్‌ను పిలిపించి అది బాగు చేయించాలన్నారు. ఆపరేషన్ థియేటర్లో నూతన సామాగ్రి కోసం ప్రతిపాదనలు పంపాలని, టాయిలెట్స్ రిపేరు చేయించాల్సి ఉందని గమనించారు. ఆసుపత్రి బిల్డింగ్ పాతది కావటం, గదులు సైతం ఇరుకుగా ఉన్నాయని, నాడు - నేడు పనుల్లో అదనపు గదుల నిర్మాణం చేపట్టాల్సి ఉందని వైద్యులకు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం జయలక్ష్మిని ఆన్ లైన్ వర్క్ సరిగా చేస్తున్నారా? లేదా అని ప్రశ్నించారు. ట్యాబ్ తీసుకు రాకపోవటాన్ని గమనించి ఏఎన్ఎంను మందలించారు. వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

శానిటేషన్ నిర్వహణపై అసంతప్తి :-

ఆసుపత్రిలోని గదులను పరిశీలించిన జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిణి శానిటేషన్ నిర్వహణ పట్ల తీవ్ర అసంతప్తిని వ్యక్తం చేశారు. పరిశుభ్రత సరిగా లేకపోతే మీరు ఏం చేస్తున్నారని వైద్యులను అడిగారు. ప్రతిరోజూ ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ పూర్తి అద్వానంగా ఉందని అసంతృప్తిని వ్యక్తంచేశారు. కనీసం డస్ట్ బిన్‌లోని చెత్తను కూడా బయట పడవేయకపోవటం చూసి అసహనం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రమోద్ కుమార్, టి.వెంకటేశ్వరరావు, ఫార్మాసిస్ట్ కష్ణ, హెల్త్ సూపర్ వైజర్ శివకష్ణ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న డిఎంఅండ్ హెచ్‌ఒ గీతాభాయి

రక్షిత మంచినీటిని అందించటమే లక్ష్యం

పామర్రు ఎంఎల్ఎ కైలే

ప్రజాశక్తి-పెదపారుపూడి

ప్రజలకు రక్షిత మంచినీటిని అందించటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పెదపారుపూడి మండలం వానపాముల గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ మూడు కిలోమీటర్ల పైప్ లైన్ ద్వారా సుమారు 300 కుటుంబాలకు 300 టాప్ కనెక్షన్లు ఇచ్చే క్రమంలో భాగంగా రూ.40 లక్షల అంచనా విలువతో జల్‌జీవన్ పథకాన్ని చేపట్టామన్నారు. అనంతరం దగ్గరుండి గ్రామ సర్పంచ్ పాతూరి రమేష్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా పనులను ప్రారంభించారు.

అగ్ని ప్రమాదంలో గేదె మృతి

అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు గ్రామంలోని డివై దాస్ కాలనీలో మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో దొవారి ఆదిశేషుకు చెందిన గేదె అక్కడికక్కడే మృతిచెందింది. మిగిలిన మూడు గేదెలు తీవ్ర గాయాలతో మృత్యువుతో పోరాడుతున్నాయి. విషయం తెలిసిన వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సంఘటనలో రూ.3 లక్షల వరకూ నష్టం వాటిల్లి ఉండొచ్చునని అధికారులు అంచనా వేశారు. విషయం తెలిసిన వెంటనే జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శేషుబాబు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలిచారు.

మొదటి పేజీ తరువాయి

మిల్లర్ల మాయాజాలం

సడలించకపోవడంతో జిల్లా వ్యాప్తంగా మండూస్ తుపాను బాధితులుగా ఉన్న వేలాది మంది రైతులు కుదేలయ్యే పరిస్థితి నెలకొంది.

మిల్లర్ల మాయాజాలం

తుపానులు, అధిక వర్షాలకు తడిసిన ధాన్యం సేకరణలో ఎఫ్‌సిఐ, రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు సడలిస్తాయి. ధాన్యం అమ్మకాల్లో ఈ సడలింపు రైతులకు ఒకింత ఊరట ఇస్తాయి. అయితే మాండూస్‌కు దెబ్బతిన్న ధాన్యం సేకరణకు మాత్రం ప్రభుత్వంగానీ, ఎఫ్‌సిఐగానీ ఎటువంటి మినహాయింపూ ఇవ్వలేదు. కనీసం ఆన్‌లైన్లో కొనుగోలుకు నిరాకరించాయి. దీంతో ఆర్‌బికెల్లో తడిసిన ధాన్యం ఆన్‌లైన్లో నమోదు చేయకుండా ఆఫ్‌లైన్లో మిల్లర్లతో రైతులు ఒప్పందం చేసుకోవాలని ఆర్‌బికె సిబ్బంది సూచిస్తున్నారు. మిల్లర్లు తాము చెప్పిందే ధర, ఇష్టమైతే అమ్ముకోండి లేకుండా ఇంట్లో దాచుకోండి అని తెగేసి చెబుతున్నారు. దీంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఎదురవుతోంది.

ఇలానే కొంటారా?

ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేడయంతో జిల్లా యంత్రాంగంపై రైతుల ఒత్తిడి పెరిగిపోయింది. దీంతో అధికార యంత్రాంగం మిల్లర్లతో చర్చించింది. 10 శాతం వరకు రంగుమారిన ధాన్యానికి క్వింటాలుకు 1930 రూపాయలు, 75 కిలోల బస్తాకు 1430 రూపాయల చొప్పున, 20 శాతం వరకు రంగు మారిన ధాన్యానికి క్వింటాకు 1750 రూపాయలు, బస్తాకు 1150 రూపాయలు, 30 నుంచి 40 శాతం వరకు రంగు మారిన ధాన్యానికి క్వింటాకు 1400 రూపాయలు, బస్తాకు 1050 రూపాయలు, 40 శాతం పైబడిన ధాన్యాన్ని క్వింటా 1300 రూపాయలు, బస్తాకు రూ.1000 చెల్లించడానికి మిల్లర్లు అంగీకరించినట్లు జిల్లా అధికారులు చెబుతున్నారు. అయితే ఈ ఒప్పందం అమలు పర్యవేక్షణ ఎలా అన్నదే సమస్యగా మారింది.

పోలవరం కాల్వ రోడ్డు నిర్మాణం కోల్డ్‌స్టోరేజీలో

పూర్తి కాగా, కొండ వాగులకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలపై రోడ్డు వేయడం పూర్తి కాలేదు. నిధులు సరిపోకపోవడంతో ఆ తర్వాత కొన్ని పనులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. అయితే పోలవరం ప్రాజెక్టు పనులు ముందుకు సాగకపోవడంతో అసంపూర్తిగా ఉన్న రహదారిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ రహదారి పూర్తయితే విశాఖపట్నం నుంచి తిరువూరు, భద్రాచలం, ఖమ్మం వెళ్లే ట్రాఫిక్ విజయవాడ వైపు రాకుండా జాతీయ రహదారి నుంచి గన్నవరం, గొల్లనపల్లి మీదుగా మళ్లించే అవకాశం ఉంటుంది. దీంతో విజయవాడకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. .

నాలుగు లైన్ల రోడ్డు పనులు నిలిపివేత ?

ఆరు లేన్ల జాతీయ రహదారి విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు పనులు పూర్తవుతున్న దష్ట్యా పోలవరం కాల్వ నాలుగు లైన్ల రోడ్డు పనులను ప్రభుత్వం నిలిపివేసినట్లు పోలవరం ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం కొండలను అక్రమంగా తవ్వి లారీల ద్వారా కంకర రవాణా చేసేందుకు, పోలవరం కుడి ప్రధాన కాల్వ కట్టను తవ్వి మట్టిని రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ఇళ్ల స్థలాలు చదును చేసేందుకు ఈ రహదారి ఉపయోగపడుతోంది. ఈ వ్యవహారంలో అప్పటి టిడిపి నేతలకు, ఇప్పటి వైసిపి నేతలకు పాత్ర ఉందనేది బహిరంగ రహస్యమే. అయితే తూర్పు బైపాస్ రోడ్డు వినియోగంలోకి వచ్చినా సమీప గ్రామాల్లో భారీ వాహనాల రాకపోకల సమస్య తలెత్తకుండా పోలవరం కాల్వ నాలుగు లైన్ల రహదారిని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మహారాజశ్రీ ఐదవ వ అదనపు జిల్లా జడ్జి కోర్టు
విజయవాడ
E.P.NO.742/2017 in Arc.72/2014

IKF FINANCE LIMITED ...DHR
AND
మలినేని మాల్యాద్రి ....JDR

పైన తెలిపిన ఇపిలో మొదటి JDR ఐన మలినేని మాల్యాద్రి S/o చిన్న మాలకొండయ్య డోర్ నెం. 76-8/7-9, జ్యోతి కాన్వెంట్ స్ట్రీట్, భవానిపురం, విజయవాడ. వారి యొక్క హాజరు నిమిత్తం పై కేసు ది 27-02-2023 తేదీన వాయిదా వేయుటమైనది కావున వారు సదురు తేదీన సదురు కోర్టుకి స్వయముగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కాని హాజరు అయ్యి వారి యొక్క వాదనలు వినిపించుకోగలరు. అలా రానీయడల వారికి కేసులో తెలుపుకు నేదేదీలేదని భావించి వారి పరోక్షములో కోర్టు వారు చెప్పగలరు.

కోర్టు వారి ఆర్డర్ పై ఇచ్చిన ప్రకటన.
వాయిదా తేదీ: 27-02-2023

ఇట్లు
ఎ.సుధాకర్‌రావు
అడ్వకేటు, విజయవాడ-2.

IN THE COURT OF THE HONBLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, VIJAYAWADA
EP 321/2015 in OS 471/2009

Between:-
Saineedi Venkata Subba Rao... DHR
and
Konangi Mohan Babu ....JDR

పై నెంబరు Execution Petition నందు DHR కు రావలసిన డిక్రి బాకీ వసూలు నిమితం దిగువ షెడ్యూలు దాఖలా JDR యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములుగా గల స్థిరాస్తిని ది.08-02-2023 వ తేదిన ఉదయం గం॥10.30.ని॥లకు లగాయతు కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం పాట వేయబడును. కావలసిన వారు వేలం పాటలో నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనవచ్చును.

Sechedule-A: with in the office limits of Vijayawada Registration District, Patamata Sub-Register and Vijayawada Municipal Corporation area, Krishna District, Immovable Property which is house site measuring 300 square yards equi valent to 250.839 square meters under patamata Village RS.No.194/4A Situate at New RTC Colony, Patamata Vijayawada in old Municipal ward No.32A New Muncipal ward No.60, Old Municipal Assessmient No.31726B, New Assessment No.246563, old D.No. 74-13-4/1, New D.No.74-12-4/2 and with in the following Boundaries:
East: Property of Vallabhaneni Venkata Subbamma 34.0Feet, South: Property of Vallabhaneni Venkata Subbamma 75.0Feet, West: Municipal Corporation Road 38.0Feet, North: Property of Hanumanthu Swarna Prasad 75.0 Feet.

with in the above said four boundaries a total extent of house site measuring 300 square yards or 250.839 Square meters house site out of which undivided unspecified joint share of 50.0 square yards or 41.806 Square Meters of House Site.

Sechedule-B: with in the location & area of site specified in Sechedule -A, Western side part of RCC residential house plat constructed in Plinth area of 681.0 square feet in the ground floor of building constructed in total extent of schedule -A referred site, bearing no. 74-12-4/2 situate at new RTC Colony, Patamata Vijayawada and being bounded by East: Property of Vivekanandan Madhavan abutting stair case passage,South: Property of Vallabhaneni Venkata Subbamma,West: Municipal Road North: Common Joint pathway and Compound wall.

With in the above said four boundaries, Residential house Flat constructed in an extent of 681.0 Square feet plinth area, on western side part of the ground floor of the building along with all wooden furnitures, doors, windows, bathroom, Latrine, Electricity service connection and its fittings, along with common joint passage rights and the common water etc., facilities along with all easenientarg rights. The Market valution of the sehedule Properties is Rs.28,50,000/-
DHR Value: 5,00,000/-
Ameena Value: 10,00,000/-
వేలం తేది: 08-02-2023
తదుపరి వాయిదా తేది: 15-02-2023.

Marupeddi Raj Kumar VNM,
B.Sc.,L.L.B.,
Advocate
D.No: 39-8-14/1, Pydaiah Street,
Labbipet, Vijayawada- 520 010.
Cell: 9848421199

అభ్యంతరాలు ఉంటే వారంలో తెలుపగలరు..

వీరులపాడు మండలం చౌటపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం వారి తరుపున విజ్ఞప్తి.. వీరులపాడు మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన గింజుపల్లి రామకృష్ణ (తండ్రి) వెంకటేశ్వరరావుకు, జయంతి గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 444/4 లో 2.50 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమి కో సంబంధించి కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెంబర్ 2119/1995 లో రిజిస్టర్ అయినది. ఈ నెంబర్ గల డాక్యుమెంట్ పోయినట్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ద్వారా సర్టిఫికెట్ పొందారు. దీని ఆధారంగా నకలు తీసుకున్నారు. నకలు ద్వారా చౌటపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం లో ఋణం పొందటానికి దాఖలు చేశారు. మేము ఆ నకలు ద్వారా ఋణం ఇచ్చేందుకు ప్రాసెస్ చేశాము. అయితే పైన పేర్కొన్న వ్యక్తికి నకలు ద్వారా ఋణం మంజూరు చేయటానికి ఎవరికైనా, ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా 7 రోజుల్లో చౌటపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం లో కార్యదర్శి కి లిఖిత పూర్వకంగా తెలుపగలరు.

<u>పత్రికా ప్రకటన</u>

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి చింతలపూడి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 78/2022

బిట్వీన్:
తాడేపల్లి అజిత్ రాజ్ **...వాది**
మరియు
శ్రీమతి కాశి సంధ్యారాణి 4 వగైరా **...ప్రతివాద్లు**

టు:
4వ ప్రతివాది: తాడేపల్లి నిఖిత, భర్త: సాదనాల అఖిల్ చంద్, ఎస్.పి. ఆఫీసు రోడ్డు, ఖమ్మం సిటి, ఖమ్మం జిల్లా.
5వ ప్రతివాది: శ్రీమతి శంకరపు ప్రమీలారాణి, భర్త: ఎస్.రమేష్ బాబు, R/o. డో.నెం. ఎఫ్13, హనుమాన్ పేట, పోలీస్ క్వార్టర్స్, విజయవాడ సిటీ మరియు మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా.

<u>నోటీసు</u>

నా క్లయింటు శ్రీ తాడేపల్లి అజిత్ రాజ్ వారి యొక్క పిత్రార్జితపు స్థిరాస్థి విభాగము కోరుచూ పై కోర్టు నందు దావా దాఖలు చేయగా సదరు కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులను తీసుకొనక తిరిగి పంపించినారు. సదరు కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసును ఆర్డరు చేసియున్నారు. కావున పై నెంబరు దావాలో మీరు **ది. 02-02-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు.** లేని ఎడల సదరు కోర్టు వారు మీ పరోక్షంలో సదరు దావాను తీర్మానించబడుదురు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

జి.నాగరాజు
వాది తరపు న్యాయవాది,
చింతలపూడి, ఏలూరు జిల్లా.

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
KONDAPALLIMUNICIPALITY

Tender Notice No. 2023-E1 **Dt.12-01-2023**

E-PROCUREMENT TENDER NOTICE

1. No.of works	7 No
2. Total Value of Works	85,52,349.00
3. Bid Document Download Starting Date Bi	12-01-2023, 11.00AM
4. d Document Download End Date Last	18 & 19-01-2023, 02.30PM
5. Date & Time for receipt of	18 & 19-01-2023, 03.00PM
6. Bids Bid Opening Date	18 & 19-01-2023, 03.30PM

Futher details can br seen @e-Procurement market place atwww.tender.apeprocurement.gov.in

Sd/-Commissioner,
KONDAPALLI MUNICIPALITY: KONDAPALLI

మహారాజశ్రీ విజయవాడ నాలుగువ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు
OS No. 791/2022

Between
Tanguturi Swathi ..... Plaintiff
and
1. Petta Deva Muneeswaramma
and another .... Defendants
D2- Yalamanchili Suseela,
W/o Vighneswara Sarma, R/o Door No: 76-9-4, Bhavanipuram, Vijayawada-12.

పైదావాలో 2వ ప్రతివాది కోర్టునకు హజరగుటకు గాను ది:07-02-2023 వ తేదికి వాయిదా వేసి యున్నారు, కావున వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు హైకోర్టు వారి ఎదుట హజరై తమ ఆక్షేపణలను తెలుపుకొనవలయును లేని ఎడల తమ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు
విజయవాడ
ది.07-01-2023

వాది తరుపు న్యాయవాది
Uppuluri Prakasam, B.Sc.,B.L.
Advocate
27-20-45, Museum Road,
Governorpet, Vijayawada-2.
Ph: (R) 2578655, Cell: 9440323149

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No 2949 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer,
...Plaintiff
A n d
Sri.G.Sridhar, **...Defendant**

To
Sri.G.Sridhar, S/o. Sambasivarao, Aged about 36 years, Occ:Business, R/o.H.No.3-115, Old Vigitable Market Road, Jaggayyapet, Krishna Dist, A.P-521175.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.2,03,233-57ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on **13-02-2023.**

In case of your failure to attend before the Court on **13-02-2023 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates,
Counsel for the Plaintiff,

Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2746 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer,
...Plaintiff
A n d
Sri.G.Srinivasa Rao, **...Defendant**

To
Sri.G.Srinivasa Rao, S/o.Ramarao, Aged about 46 Years, Occ:Business, R/o.D.No.9-48-8, Kummari Street, Kothapeta, Vijayawada, A.P-521122.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.4,11,765-78ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on **30-01-2023.**

In case of your failure to attend before the Court on **30-01-2023 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)

T.Bhagya Raju & AssociateAdvocates,
Counsel for the Plaintiff,

Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

మహారాజశ్రీ VII Additional District Judge,
కోర్టు విజయవాడ
OS No. 54/2019

బిట్వీన్
Sunkara Amruthamba & another...వాదులు
మరియు
Donepudi Naga Suseela & 4 others
.... ప్రతివాదులు

To,
Kondapaneni Venkateswara Rao,
S/o Sambasiva Rao, R/o D.No.56-6-12, Maruti Nagar, Patamata, Vijayawada.

పై నెంబరు దావాను వాది ప్రతివాదిపై డిక్లరేషన్ నిమిత్తం దాఖలు చేసియున్నారు. ప్రతివాది కోర్టుకి హాజరు కాకపోవుట వలన ప్రతివాది హాజరు నిమిత్తం ది. 31-01-2023కి వాయిదా అయివున్నది. కావున మీరు సదరు వాయిదారోజున ఉదయం 10-00 గం.లకు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ముందు హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 31-01-2023

ఇట్లు
నిమ్మగడ్డ దుర్గాప్రసాద్,
అడ్వకేట్,
సూర్యారావుపేట, విజయవాడ-2.

IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No 2777 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager&Authorized Officer,
...Plaintiff
A n d
Sri.G.Appa Rao, **...Defendant**

To
Sri.G.Appa Rao, S/o.G.Nokaya, Aged about 59 Years, Occ:Employee, R/o. H.No.74-5-2/1, Chaitanya Eng.Set Coching Centre Side Road, Near Kamayyathopu, Vijayawada, A.P-520007.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.1,98,253-68ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on **13-02-2023.**

In case of your failure to attend before the Court on **13-02-2023 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates,
Counsel for the Plaintiff,

Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఏలూరు
<u>O.S. 103/2021</u>

బిట్వీన్:
బంటు నాగేశ్వరరావు
బంటు చంద్రరావు **-వాది**
Vs
బంటు జయపాల్, వగైరాలు **-ప్రతివాది**

పై నంబరు దావాలో 3వ ప్రతివాది అయిన బంటు రాఘవేంద్రరావు, S/o. జయపాల్, D.No. 4-39, మడిచర్ల గ్రామం, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు 3వ ప్రతివాది అయిన మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా నోటీసులు అమలు జరుపుటకు ఆర్డరు వేసియున్నారు. పై దావా **ది. 19-1-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని ఎడల దావా మీ పరోక్షమున విచారింపబడును.

నిశ్శంకర కృష్ణరావు
వాది తరపు న్యాయవాది
ఏలూరు, సెల్: 9346961047

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు



మండలంలోని పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988- 89 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరుపుకున్నారు. అప్పటి తమ ఉపాధ్యాయులను సన్మానించి, గౌరవించుకోవడంతో పాటుగా విద్యార్థులంతా కలుసుకొని, చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. తమ బాల్యాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ సందడిగా గడిపారు.

నేడు టిడిపి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం

గుడివాడ : టిడిపి కుటుంబ సభ్యులకు స్థానిక ఏలూరురోడ్డులోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో గురువారం ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటుచేశామని డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి) తెలిపారు. బుధవారం స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి నాయకులు అరెకపూడి రామశాస్త్రులు, గంటా బాలాజీలతో కలిసి ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు ఏర్పాటు చేసిన టిడిపి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి నాయకులకు గురువారం సాయంత్రం 3గంటలకు వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో ఈ సమావేశం జరుగుతుందని వివరించారు. వెనిగండ్ల రాము ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రాజశేఖర్, శ్రీలక్ష్మి, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

18న అన్న క్యాంటీన్ల ప్రారంభం : రావి

గుడివాడ : ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని ఈ నెల 18న వెనిగండ్ల ఫౌండేషన్ అధ్వర్యంలో అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తునట్లు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు తెలిపారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత రాముతో కలిసి రావి విలేకర్లతో మాట్లాడారు. గుడివాడలో టిడిపి జెండాను రెపరెప లాడిస్తామన్నారు. రాము నేతృత్వంలో ఏర్పాటు చేసే అన్న క్యాంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యక్రర్తలు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు వృద్ధురాలు

గుడివాడ : ఇటీవల రోడ్డుపై వదిలేసిన వృద్ధురాలికి ఆర్కె ఆశ్రయం కల్పించిన విషయం విధితమే. బుధవారం వృద్ధురాలు కుటుంబ సభ్యులు జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్కె)ను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్కె మాట్లాడుతూ అందరూ ఉండి చివరి దశలో ఇలా ఒంటరిగా వదిలి వేశారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మీరా షరీఫ్, అయ్యప్ప, సురేష్, చరణ్ పాల్గొన్నారు.

14న మహిళలకు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-నాగాయలంక

సంక్రాంతి పండుగ సందర్భంగా నాగాయలంక కృష్ణానది తీరంలో 14న దివిసీమ సంప్రదాయ భోగిమంటలు, మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నామని శ్రీరామపాద క్షేత్రం చైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ తలశిల నాని తెలిపారు. శనివారం ఉదయం 8గంటలకు నాగాయలంక శ్రీరామపాద క్షేత్రం పుష్కర ఘాట్ ప్రాంగణంలో. ముగ్గుల పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.7వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు చొప్పున అందజేస్తామని వివరించారు. మరో ముగ్గురికి ప్రోత్సాహక బహుమతులు అందజేయబడతాయని పేర్కొన్నారు. వివరాల కోసం చరవాణి : 9704879799, 9392529730, 9490636466లో సంప్రదించాలని కోరారు.

జూదక్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలో కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎంపీడీవో దారపు శ్రీనివాస్ హెచ్చరించారు. గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ప్రజలకు జూదాల నియంత్రణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు జూదాల వైపు మొగ్గు చూపకుండా సంప్రదాయక క్రీడలను ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎండి రహమాన్ మస్తానా, ఇఒపిఆర్‌డి దిలీప్ కుమార్, ఎఎస్ఐ సారధి బాబు, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, పంచాయతీ , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న తహశీల్దార్ సునీల్‌బాబు

లే అవుట్ మెరకకు సహకరించాలి : తహశీల్దార్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

నిరు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిన కరగ్రహారం జగనన్న లే అవుట్ మెరక చేయడానికి బే ఆఫ్ బెంగాల్ ల్యాండ్ (ప్రభుత్వ భూమి) నుండి దిబ్బలుగా ఉన్న మట్టి తరలించి మెరక చేయడానికి ఉపయోగిస్తున్నామని బందరు తహశీల్దార్ డి.సునీల్ బాబు తెలిపారు. బుధవారం బందరు మండలం తపసిపూడి గ్రామం వద్ద బే ఆఫ్ బెంగాల్ ల్యాండ్ (ప్రభుత్వ భూమి)లో దిబ్బలుగా ఉన్న మట్టి తరలించే పనులను తహశీల్దార్ రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. తహశీల్దార్ మాట్లాడుతూ కొంత నీటివాటర్ రావచ్చనే భయంతో మట్టి తరలింపు పనులు అపారని, వారికి వాస్తవాలు వివరించడం జరిగిందని, పనులు తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామానికి చాలా దూరంగా ఉన్న దిబ్బలుగా ఉన్న ప్రాంతంలోనే మట్టి తరలించడం జరుగుచున్నదని అన్నారు. పోర్టు అభివద్ధి కోసం డ్రెడ్జింగ్ చేసేటప్పుడు వచ్చే మట్టితో గుంటలు తిరిగి పూడ్చే చర్యలు తీసుకోనేలా గుత్తేదారులకు చెప్పడం జరుగుతుందన్నారు. ఎవరికైన అభ్యంతరాలు ఉంటే తహసిల్దారు కార్యాలయంలో సంప్రదించి తమ అనుమానాలు నివత్తి చేసుకోవచ్చని, అంతేగాని పనులు ఆపకూడదని. అన్నారు. మంచి పని కోసం ప్రభుత్వం చేస్తున్న పనులకు సహకరించి పేదలు వారికిచ్చిన ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

పిడిఎస్‌ను నిర్వీర్యం చేయటం దుర్మార్గం : వ్యకాస



మాట్లాడుతున్న శీలం ప్రకాశరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థని నిర్వీర్యం చేయటం చాలా దుర్మార్గమని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు ఖండించారు. స్థానిక సంఘ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యాన్ని సాకు చూపించి రాష్ట్ర ప్రభుత్వం ఎగనామం పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొత్త నిబంధనలను తీసుకొచ్చి పేదలకు ఇచ్చే పింఛన్లను తొలగిస్తుండటం దారుణమని ఖండించారు. రేషన్‌కార్డుదారులకు పంచదార, బియ్యం, కందిపప్పులను పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్‌చేశారు. 14 రకాల నిత్యావసర వస్తువులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అతి తక్కువ రేటుకు అందించాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు బి.రాజేష్, డివైఎఫ్ఐ కృష్ణాజిల్లా కన్వీనర్ బాజీ బాబు తెల్లాకుల పాల్గొన్నారు.

విద్యార్థులకు హోమియో మందుల పంపిణీ

గన్నవరం : గన్నవరం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో డాక్టర్ చిప్పాడ చంద్రశేఖరరావు హోమియోపతి కరోనా ప్రివెంట్ మందును వాకర్స్ అసోసియేషన్ ద్వారా అధ్యక్షులు బాలకృష్ణమూర్తి, సెక్రటరీ చంద్రశేఖరరావు, ప్రిన్సిపాల్ ఎ.పద్మావతి, అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, లెక్చరర్స్ ఎలీషా, డీఎస్ వివి కృష్ణమోహన్, ఏవో వెంకటేశ్వరరావు, రామకృష్ణరాజు, అరవింద్ పాల్గొన్నారు.

అత్యాచార యత్నం కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండలం మందపాకల గ్రామానికి చెందిన వివాహిత పట్ల అసత్యకరంగా ప్రవర్తించిన అదే గ్రామానికి చెందిన జరుగు అశ్విని కుమార్ అత్యాచార యత్నానికి ప్రయత్నించాడు. ఈనెల నాలుగోతేదీన రాత్రి బట్టల షాపులో తన విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో ఇస్మాయిల్ బేగ్ పేట చెరువు వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళను ఆపి పక్కనే ఉన్న పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆమె కేకలు వేయటంతో చుట్టుపక్కల వాళ్లు వచ్చి ఆమెను రక్షించారు. అనంతరం బాధితురాలు తన బంధువుల సహకారంతో 108 అంబులెన్స్ ద్వారా అవనిగడ్డ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదుతో కోడూరు పోలీసులు విచారణ చేశారు. మంగళవారం సాయంత్రం జరుగు అశ్విన్ కుమార్ (తండ్రి పాపారావు)ని కోడూరు ఎస్సై రాజేంద్రప్రసాద్ తన సిబ్బందితో కలిసి పట్టుకుని అరెస్ట్ చేశారు. బుధవారం కోర్టులో హాజరుపర్చామని అవనిగడ్డ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కేసు విషయంలో కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ ఎస్సైలు బృందాలుగా ఏర్పడి అతడిని పట్టుకోవడంలో కృషి చేసినందుకు వీరందరినీ అవనిగడ్డ సీఐ శ్రీనివాస్, డిఎస్పి మహబూబ్ బాషా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ కుమార్, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలు ఆపండి : బండి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండలం గోపువానిపాలెం గ్రామంలో అక్రమ ఇసుక తవ్వకాలను ఆపేయాలని జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ



మట్టి తవ్వకాలు ఆపేయాలని కోరుతున్న జనసేన నాయకులు

డిమాండ్‌చేశారు. ప్రకృతి సహజంగా ఏర్పడిన ఇసుక దిబ్బలను తవ్వేయటం వల్ల వైపరీత్యాలు జరిగినప్పుడు సముద్రానికి దగ్గరగా ఉన్న గ్రామాలన్నీ నీట మునుగుతాయని తెలిపారు. అక్రమ ఇసుక తవ్వకాల వల్ల ముఖ్యంగా గోపువానిపాలెం, మంగినపూడి,తపశిపూడి, మేక వారి తోట తదితర గ్రామాలను ముంపునకు గురవుతాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే ఇసుక తవ్వకాలను ఆపేయాలని లేదంటే జనసేన పార్టీ బాధితుల పక్షాన పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరులోని వ్యవసాయ సహకార పరపతి సంఘం ఖాతాదారుడు ఊటగుండం గ్రామానికి చెందిన కందుల నాగేశ్వరావు ఇటీవల కాలంలో మృతిచెందారు. ఆయన కుటుంబ



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న మాదవరావు

సభ్యులకు బుధవారం కోడూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం తరపున రూ.10వేలును చైర్‌పర్సన్ పరిసే మాధవరావు, వైస్ చైర్మన్ పేరే బాబురావు, సిఇఒ నగరాయులు చేతుల మీదగా అందజేశారు.

జెసి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితా సింగ్ దర్శనం చేసుకున్నారు. ఆమెకు ఆలయ కార్య నిర్వహణ అధికారి సురేష్ బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి శేష వస్త్రాలు, చిత్రపటం ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



జెసికి అమ్మవారి ప్రసాదాన్ని అందజేస్తున్న సిబ్బంది

నీటి మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: నీటి మీటర్లకు వ్యతిరేకంగా నగర వాసులు ఉద్యమించాలని పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. మధురానగర్ ఇందిరాకాలనీ రామాలయం వీధిలో నీటి మీటర్లకు వ్యతిరేకంగా బుధవారం పాదయాత్ర నిర్వహించారు. చెత్త పన్ను, ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లులు, ఇతర పలు రూపాల్లో నగరపాలక సంస్థ భారాలు మోపుతుందని స్థానికులు తెలిపారు. ధరలు పెరిగిపోయి, రాబడి తగ్గిపోతూ కుటుంబాలు గడవటమే కష్టంగా ఉన్న తరుణంలో నీటి మీటర్ల వల్ల నీటికి కొనుక్కొని తాగాల్సి వస్తుందని తాము ఎన్నడూ ఊహించలేదని వాపోయారు. మధురానగర్ ఏరియాలోని అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ నీటి వ్యాపారం చేయడానికి నీటి మీటర్లను నగరపాలక సంస్థ మధురానగర్‌లో ఏర్పాటు చేస్తుందని, భవిష్యత్‌లో మంచినీరు కూడా భారం అయ్యే పరిస్థితి ఉందని, తక్షణం నీటి మీటర్లు రద్దు చేసేంత వరకు ప్రజలు సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపడంలో పోటీ పడుతున్నాయని విమర్శించారు. కష్ణానది పక్కన పెట్టుకుని ప్రభుత్వం మంచి నీటితో వ్యాపారం చేయడం దారుణమన్నారు. విద్యుత్ బిల్లులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం ప్రజావ్యతిరేక నీటి మీటర్లు విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని, లేదంటే భారాలు మోపే ప్రభుత్వాన్ని సాగ నంపాల్సిందేనన్నారు. కేంద్ర ప్రభుత్వం అమత స్కీం పేరుతో ప్రజలపై మోయలేని భారం వేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసంక్షేమ సంఘం సెంట్రల్ సిటీ నాయకులు కృష్ణమూర్తి, వై.కృష్ణ, బి.చిన్న, స్థానికులు శ్రీనివాసరావు, యుగంధర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



నీటి మీటర్లకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్న పౌర సంక్షేమ సంఘం నాయకులు



కానిస్టేబుల్ మోడల్ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ: డివైఎఫ్ఐ సుదీర్ఘ పోరాటం ఫలితంగా గత నవంబర్ 28న రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా పోలీస్ కానిస్టేబుల్ 6100, ఎస్సై 411 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న అన్నారు. ఈ నెల 18న నిర్వహించే పోలీస్ కానిస్టేబుల్ మోడల్ పరీక్ష పోస్టర్‌ను బుధవారం స్థానిక బాలోత్సవ భవన్‌లో డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి కృష్ణ, ఎన్ నాగేశ్వరరావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పోలీసు శాఖలో నోటిఫికేషన్ లేనందున వయోపరిమితి ఐదు సంవత్సరాలకు పెంచాలని డివైఎఫ్ఐ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించిందన్నారు. అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు వయోపరిమితి పెంచిందని తెలిపారు. ఈ నెల 22న ప్రిలిమ్స్ పరీక్షలు రాస్తున్న నిరుద్యోగులకు ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ప్రముఖ విద్యావేత్త ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు పర్యవేక్షణలో ప్రశ్నాపత్రం సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పరీక్ష పట్ల భయాందోళన లేకుండా, పరీక్ష పత్రం పట్ల అవగాహన కోసమే ఈ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 18న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకూ అన్ని జిల్లాల్లో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఎన్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు


ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:మొగల్రాజపురం వీరమాచనేని సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు కనుల పండుగగా జరిగాయి. రంగవల్లులు, గొబ్బెమ్మలు, చెరుకు



గడలు, బొమ్మల కొలువు పెట్టి, భోగి మంటలు, గాలిపటాల ఎగుర వేసి గ్రామీణ వాతావరణం ప్రతిబింబించే విధంగా ఈ వేడుకను నిర్వహించారు. వివిధ రకాల వేషధారణలో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సంచాలకులు సీతారామయ్య, ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్.జయలక్ష్మి పాల్గొని పాఠశాల చిన్నారులకు భోగి పండ్లు పోసి, పండుగ ప్రాధాన్యతను వివరించారు.

అలరించిన చిన్నారుల ఆటపాట

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: స్థానిక సిద్ధార్థ నగర్ లోని లిటిల్ బ్రెయిన్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల ఆటపాటలు అందరినీ అలరించాయి. చిన్నపిల్లలకు భోగిపండ్లను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోసి ఆశీర్వదించారు.



ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని గొబ్బెమ్మల పాటలకు నృత్య ప్రదర్శన చేశారు. రైతు ప్రాముఖ్యత గురించి తెలిపిన ముఖ్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుధా ప్రవీణ పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీ వెయిట్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో

ఓవరాల్ ఛాంప్ 'జాకీర్ హుస్సేన్'



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో డాక్టర్ జాకీర్‌హుస్సేన్ కళాశాల ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మహాభాష తెలిపారు. ఈ నెల 9, 10 తేదీలలో డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాలలో నిర్వహించిన ఈ పోటీలలో కేరళ, పంజాబ్ రాష్ట్రాల్లో జరుగనున్న అంతర్ విశ్వవిద్యాలయ క్రీడలలో పాల్గొననున్న క్రీడాకారులను ఎంపిక చేశారని తెలిపారు. కృష్ణా యూనివర్సిటీ పురుషులు, మహిళల ఓవరాల్ ఛాంపియన్ షిప్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల కైవసం చేసుకోగా రన్నర్స్‌గా పిబి సిద్దార్థ కళాశాల నిలిచిందని తెలిపారు. కృష్ణా యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ ఉమెన్ ఛాంపియన్ విన్నర్స్‌గా పిబి సిద్ధార్థ కళాశాల గెలుచుకోగా రన్నర్స్‌గా డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల నిలిచింది. పవర్ లిఫ్టింగ్ మెన్ ఛాంపియన్ విన్నర్స్‌గా డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల కైవసం చేసుకోగా రన్నర్స్‌గా పిబి సిద్దార్థ కళాశాల గెలుచుకుంది. ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ జి సుర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సభ్యులు అబ్దుల్ మతిన్ ఎకె బాషా, స్థానిక కాంట్రాక్టర్ శరత్ బాబా, జిమ్ అధినేత బాబావలి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మస్తాన్‌వలీ, నాగుల్‌మీరా పాల్గొన్నారు. పోటీలను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ హమీద్‌ఖాన్ పర్యవేక్షించారు.

అలరించిన 'గాన గంధర్వ మణిహారం'

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియం (ఎంబి విజ్ఞాన కేంద్రం)లో జరిగిన 'గాన గంధర్వ మణిహారం' కార్యక్రమం సందర్భంగా పాడిన పలు గీతాలాపనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జాషువా సాంస్కృతిక వేదిక, సుమధుర కళానికేతన్, పోలవరపు సాంస్కృతిక సమితి, గంగాధర్ ఫైన్ ఆర్ట్ అకాడమి, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో మకర సంక్రాంతికి స్వాగతం పలుకుతూ ప్రవాసాంధ్రుల కోయిల, హాలీవుడ్ గాయని మణి శాస్త్రి సమర్పించిన సంగీత, నాదస్వర గాన గంధర్వ మణిహారం కార్యక్రమం జరిగింది. మణిశాస్త్రితో పాటు ప్రముఖ గాయకులు చంద్రతేజ, వినోద్‌బాబు, శేషుకుమారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం పాడిన 30 సుమధుర పాటలు పాడి వీనుల విందు చేశారు. రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ సెక్రటరీ ఎఎండి ఇంతియాజ్, ఎంబివికె చైర్మన్ పి మధు, సంగీత, సాహిత్య విశ్లేషకులు బాలాంత్రపు ప్రసూన, ఎపిఐడిసి చైర్‌పర్సన్ బండి నాగేంద్రపుణ్యశీల తదితరులు పాల్గొని మణిశాస్త్రికి ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం పేరుతో జీవన సాఫల్య పురస్కారాన్ని ముఖ్యఅతిథులు అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఆట..పాట..కళారూపాలు విరాజిల్లే విధంగా, సామాజిక కేంద్రంగా ఎంబి విజ్ఞాన కేంద్రం అందరికీ అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఎంతో వ్యయప్రయాసాలకోర్చి 'గాన గంధర్వ మణిహారం' పేరుతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇంతియాజ్ మాట్లాడుతూ ఎంతో ఆనందకరమైన, ఆహ్లాదకర వాతావరణంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ, తనను ఆహ్వానించడం అందరి మధ్య ఉండి చూడటం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన కొండపల్లి ఏనుగు అంబారి బొమ్మను మణిశాస్త్రికి ఈ సందర్భంగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో సుమధుర కళానికేతన్ కార్యదర్శి వి భాస్కరశర్మ, జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమి నిర్వాహకులు గోళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంబివికె చైర్మన్ మధు



ఎంపిని కలిసిన క్వారీ కార్మికులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన వడ్డెర క్వారీ కార్మికులు విజయవాడ ఎంపి కేశినేని నానిని వారి కార్యాలయంలో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. 1984లో శ్రీమారుతి రామ క్వారీ వర్కర్స్ లేబర్ కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీ పేరుతో రిజిష్టర్ చేసుకున్నట్లు తెలిపారు. అప్పటి నుండి ఇబ్రహీంపట్నం కొండపల్లి గ్రామ పరిధిలోని వడ్డెర కులానికి చెందిన 103 కుటుంబాలు క్వారీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నామన్నారు. 2011లో విజిటియం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ తమ సంఘంకి చెందిన ఆర్ఎస్‌నెం.484లో గల 4.80 సెంట్ల స్థలంలో క్వారీయింగ్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అప్పటి నుండి జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నట్లుగా తెలిపారు. ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌కి చెందిన క్వారీలో ఆర్ఆర్ఎస్ నెం.1లో క్వారీ స్థలం ఖాళీగా ఉన్న స్థలాన్ని పరిశీలించి తమకు క్వారీ స్థలం కేటాయించేలా చొరవ చూపాలని ఎంపిని కోరారు.

వీధికుక్కలు పట్టివేత

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక కబేళారోడ్డులోని రాము క్వారీ ప్రాంతంలో వీధి కుక్కలను బుధవారం నగరపాలక సంస్థ సిబ్బంది పట్టుకున్నారు. రెండు రోజుల క్రితం ఈ ప్రాంతంలో ఒక పిచ్చికుక్క పది మందిని కరవడంతో విషయాన్ని స్థానిక సోషల్ వర్కర్ డి.రాము కార్పొరేషన్ అధికారులకు తెలియజేశారు. దీంతో కబేళా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రవిచంద్ర ఆదేశాల మేరకు ఇన్‌చార్జి యు.సతీష్ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు వి.వెంకట్ రెడ్డి, వి. శ్రీనివాసరావు తమ సిబ్బందితో పలు వీధి కుక్కలను పట్టుకుని దూరంగా తరలించారు.